# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 08-12-2024 సమయం : సాయంకాలం 6 గం. 10 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ రాష్ట్రంలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేశామని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.
- ❖ మౌళిక సదుపాయాల కల్పనపై ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.
- ❖ మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.
- ❖ ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ రేపు జరగనుంది.

====================================

డ్రోన్ కెమెరాలతో గంజాయి సాగుని గుర్తించి ధ్వంసం చేస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. విశాఖలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఈ రోజు మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో హోంమంత్రి మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే దిశగా "ఈగల్ వ్యవస్థ" పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక నిఘా వ్యవస్థ పటిష్టపై దృష్టి సారించిందని మంత్రి పేర్కొంటూ..

(వాయిస్ 39 సెకన్లు)

====================================

మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో ఈ రోజు నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. 63 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రహదారుల, కాలువల పనులకు

శంకుస్తపాన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంచి నీటి సరఫరా ప్రాంతాలకు త్వరలో పైలట్ వాటర్ స్కీమ్స్ ద్వారా నీటిని అందిస్తామని తెలిపారు. కొద్ది రోజుల్లో శ్యామలాంట అమ్మవారి జాతర జరుగనున్న నేపధ్యంలో పట్టణంలో పూర్తి స్థాయిలో మౌలీక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలియజేశారు.

=================================

హత్యాచారాలు, దాడుల నుండి మహిళలను కాపాడుకుంటూ.. మంచి సమాజాన్ని నిర్మించే దిశగా పయణించాలని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో ఈ రోజు మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ... తన ఫౌండేషన్ ద్వారా అవగాహణ కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 15వ తేదీన "సేవ్ ద గర్ల్" 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొంటూ..

(వాయిస్ 33 సెకన్లు)

=================================

తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపు కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో 15,490 ఓట్లు నమోదు కాగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ రేపు ఉదయం 8 గంటల నుండీ ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికే కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని, కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు. 14 టేబుల్స్ పై 9 రౌండ్ లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

=================================

మంచి నీటి సమస్య ఉన్న అన్ని ప్రాంతాలలో నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పల్నాడు జిల్లా రావిపాడులో అమలోద్భవి మాత ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం అందిస్తుందన్నారు. విద్యార్థులలో విలువలు పెంపొందిస్తే సమాజానికి వారు అద్భుతంగా ఉపయోగపడతారని, ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు.

విరామం

=================================

హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విశ్వ హిందూ పరిషత్ అఖిల భారత సంఘటన ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే, ఆఖిల భారత ఉపాధ్యక్షులు గోకరాజు గంగరాజు కోరారు. ఈ రోజు వారు విజయవాడలో ముఖ్యమంత్రిని కలిసి విశ్వహిందూ పరిషత్ రూపొందించిన ముసాయిదా ప్రతిని అందించారు. విజయవాడ నగరంలో వచ్చే నెల 5వ తేదీన నిర్వహించబోయే "హైందవ శంఖారవం" బహిరంగ సభ గురించి వివరించారు.

=================================

మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుదామని తిరుపతి జిల్లా నార్కోటిక్స్ ఎస్పీ నరేష్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో తిరుపతిలో ఈ రోజు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు 10కె, 5కె, 3కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరేష్ మాట్లాడుతూ... డ్రగ్స్

రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలిపేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి యువత నుండి విశేష స్పందన లభించిందని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైతే ఎలా ఉంటుందో వారికి వివరించామని తెలియజేస్తూ..

(వాయిస్ 34 సెకన్లు)

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ...తిరుపతి జిల్లాను నేర రహిత, మాదక ద్రవ్య రహిత జిల్లాగా నిలిపేందుకు సహకరించాలని కోరారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ... యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ.. క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు.

===================================

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ గిరిజన మ్యూజియంలో ఈ రోజు నుండి పర్యాటకులకు బోటు సేవలను అందుబాటులోకి తెచ్చామని మ్యూజియం మేనేజర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. బోటు సేవలకు సంబందించి సాంకేతిక సమస్యలను పరిస్కరించి తిరిగి ప్రారంభించామని, పర్యాటకులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

===================================

విశ్వశాంతి వైపు భారతదేశం ముందు అడుగులు వేస్తోందని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని ఈరోజు ఆయన దర్శించారు. అనంతరం ఆలయం వెలుపల పాత్రికేయులతో మాట్లాడుతూ.... వేదాలే జీవితంలో సన్మార్గానికి దారి చూపుతుయన్నారు. ధర్మప్రచారం ద్వారా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొంటూ..

(వాయిస్ 35 సెకన్లు)

===================================

ఆగ్నేయ బంగాళాఖాతం ఆనుకుని ఉన్న భు మధ్య రేఖ ప్రాంత హిందూ మహాసముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తర, దక్షిణ, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమ ప్రాంతాలలో ఒకటి రెండు చోట్ల రాగల రెండు, మూడు రోజులు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

===================================

సత్వర న్యాయంతో పాటు, ఇరు పక్షాలు మేలు పొందేందుకు ఈ నెల 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. దుర్గా భవాని కోరారు.

===================================
===================================